

# శాంతికోసం

భారద్వాజకు నచ్చిపోతుంది. కాని అపర్ణ శైలేంద్రకు ఆ సమయంలో స్వార్థపరురాలనిపించింది. తానొక స్త్రీయే కావచ్చు. సంఘంలో తనస్థానం తనకు తెలిసి ఉంది. జీవిత పరిణామంలో అందమైన స్త్రీగా పుట్ట డమే ఒకవిధమయిన పాపం. అందులోను వికసంత గ్రాహిణిగాను, విమల హృదయగాను, అందాలతారగాను ఉండటం మరింత పాపం. ఈ రెండు పాపాలు చాలక, తెలిసి తెలిసి అపర్ణ మరొక పాపం తెచ్చిపెట్టుకుంది. ఆ పాపకృత్యం ఫలితమే [illegible]

పరితాపం. చిన్ననాటినించె కుటుంబంలో ఒక స్థానం సంపాదించుకోవాలి. అప్పుడుగాని తరవాత చేసే పను లకు ఆధారం చిక్కదు. అలాంటి ఆధారం చిక్కక పోబట్టే నేటి శైలేంద్ర మనస్సులో అపర్ణ ఒక స్త్రీలా మాత్రమే పరిగణింపబడింది. కాని శాంతి విషయం వేరు. శాంతి అపర్ణకంటె అందమైన యువతి కాదు. కాని సహజంగా అపర్ణకంటే గొప్ప [illegible] చెప్పాలి. శాంతి [illegible]. శాంతి, శాంతికి [illegible]

శాంతి ప్రేమ అపర్ణ ప్రేమవంటిది కాదు. ఇది పవిత్ర ప్రేమ. కాని ఫలాపేక్షారహితమైన ప్రేమ. అందుకే భారద్వాజ హృదయాన్ని అంత సులభంగా ఆకర్షించ లేకపోయింది. శాంతి మొదటిసారిగా ఇన్‌స్టిట్యూట్‌లో చూపినప్పటినుంచి, అతడు ఆవేదనతో కుంగిపోతున్నా [illegible]

ద్రను, భారద్వాజను తన ఇంటికి రావలసిందిగా కోరింది. ఇది భారద్వాజకు తృప్తికరంగా లేదు. అయినా తన ప్రయత్నంపైన భారద్వాజను మామూలు మనిషిగా చెయ్యాలన్న కుతూహలంతో శైలేంద్ర, శాంతి ఆహ్వానాన్ని అంగీకరించాడు.

భారద్వాజను, శైలేంద్ర తన కారులో శాంతి ఇంటికి తీసుకుపోయాడు. భారద్వాజను చూడగానే శాంతికి తానెప్పుడూ అనుభవించని అనుభూతులు అనుభవించినట్లనిపించింది. కాని భారద్వాజకు, శాంతిని చూస్తుంటే శాంతిరూపాన్ని తొలగించి అపర్ణ అక్కడ నిలబడ్డట్లు కనపడింది. ఇంచుమించు అపర్ణ వయస్సే ఉన్నా, శాంతి మరింత సుందరంగా కనిపించింది. కాఫీ [illegible] శాంతిని చూస్తూ నిలుచున్న భారద్వాజను శైలేంద్ర పరిశీలనగా చూశాడు. అంతకుముందే ఇన్స్టిట్యూట్‌లో చూసి ఉన్నా అదే మొదటిసారి మాట్లాడటం కాబట్టి శాంతి సహజమైన [illegible]తో మర్యాదాపూర్వకంగా, భారద్వాజకు నమస్కరించింది.

“కాఫీ తీసుకోండి” అంటూ వారివైపు కాఫీ కప్పులున్న ట్రే జరుపుతూ, ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ తానూ ఒక కప్పు తీసుకుంది. కొద్దిగా కాఫీ చప్పరించి, “తీపి తక్కువయినట్టుంది. కొద్దిగా తీసుకురానా?” అంటూ లేవబోయిన శాంతిని అవసరం లేదంటూ ఆపాడు శైలేంద్ర. “ఈవేళ ఉగాది కాబట్టి మీకొక కానుక తెచ్చా”నంటూ గ్రీటింగ్స్ పెట్టుకునే స్టాండు టేబిల్‌పైన పెట్టాడు శైలేంద్ర. “థాంక్స్” అంటూ దాన్ని అందుకుని అటు, ఇటు తిప్పి చూస్తోంది శాంతి. శైలేంద్రునికి నిశ్శబ్దం భరించరానిది. కాబట్టి తానే మాటల్లోకి దింపాడు అందర్నీ. “మీ రీసెర్చి వర్క్ ఎలా ఉంది?”

శా: ఈమధ్యనే గదండీ ఇన్స్టిట్యూట్‌లో చేరాను? ఇంకా పని ప్రారంభించలేదు. అంతా అగమ్యగోచరంగా ఉంది.

శై: ఇంతవరకు ఏ బ్రాంచిలో చెయ్యాలను కుంటున్నారు?

శా: ఆ విషయమే నిన్న నాతో డిపార్టుమెంట్ హెడ్ చెప్పారు. ఇప్పుడు ముందుగా చెయ్యాలను కుంటున్నవారికి తోడ్పడమన్నారాయన. ఆ చేస్తున్న వారినేనింకా కలుసుకోలేదు.

శై: ఆయన ఏ బ్రాంచిలో చెయ్యమన్నారు?

భారద్వాజ: నేను కూడ దానిమీదే చేస్తున్నాను. నా[illegible] మరో ముగ్గురు పనిచేస్తున్నారు. ఇన్స్టిట్యూట్ హెడ్ చెప్పారు నిన్ననే నాతో, మిమ్మల్ని కలుసుకుని మాట్లాడి వారిలోనే ప్రవేశపెట్టించమని.

శా: మంచిదండీ. అయితే రేపే, మీ సెక్షనుకు వస్తాను. ఆ బ్లాక్‌డోర్స్ ఉన్నదేనదండీ మీ సెక్షను?

భారద్వాజ: ఔనండి, అదే. రేపే మీకు పని చూపిస్తాను. అది చేస్తూ ఏరోజు కారోజు ఫలితాలు రాస్తుండండి. అలా చేస్తే తప్పకుండా మీ రీసెర్చి [illegible] పూర్తి అవుతుంది.

శా: తప్పకుండా మీ సలహా పాటిస్తాను.

[illegible] ఎవరికీ మాటలు సాగించే అవకాశం కని [illegible] మాట్లాడలేదు. అది నిశ్శబ్ద వాతావరణం. భారద్వాజను

# శాంతికోసం

మళ్ళీ దిగులు తలపులు ముంచెత్తాయి. శాంతిని చూస్తూ కూర్చుంటే భారద్వాజకు పూర్వపు మధురస్మృతులన్నీ గుర్తుకొస్తాయి. అవి తన కాలేజీ చదువురోజులు. తాను మెట్లెక్కుతున్నాడు. ఆ మెట్ల చివరే ఆమె కూడ మెట్లెక్కుతూ ఉంది. తన పొడవైన జడ ముందుకు లాక్కుని చేతితో ఉండగా చుట్టుతూ మెట్లెక్కుతున్న అపర్ణను చూస్తూ ఉండడంలో, సగం కాలిన సిగరెట్టు కొత్తగా వేసుకున్న షర్టు మీద పడి చిల్లుగా మారిందొకచోట. దాన్ని దులుపుకుంటూ జాగుచేశాడు. ఆమె వెళ్ళిపోయింది. చేసేది లేక లాబ్‌లోకి వెళ్ళాడు. తన దృష్టి అప్రయత్నంగా, మరుగుతున్న నీటికుండం వస్తున్న వైపు మళ్ళింది. అక్కడ ఎవ్వరూ లేరు. దేనికోసమో ఎవరో, కప్ప నొకదానిని ఒక నీటితొట్టిలో ఉంచి వెళ్ళిపోయినట్టుంది. కొళాయినుండి పడుతున్న నీటి చప్పుడి తప్ప అంతా నిశ్శబ్దంగా ఉంది. దాన్నే పరీక్షగా చూస్తూ నిలుచున్నాడు భారద్వాజ. అలాగే కొంతసేపు గడిచింది. గాజుల చప్పుడు వినబడగానే, ఉలిక్కిపడి వెనక్కు తిరిగాడు భారద్వాజ. అపర్ణ. ఆమె కిప్పుడు ఏమి చెయ్యాలో తెలియలేదు. తొందరగా అక్కణ్ణించి వచ్చెయ్యాలనిపించింది. కాని ఏ అవకాశంతో? పెద్ద సమస్యే! ప్రతిదినం లాబొరేటరీలో చూస్తూనే ఉన్నా ఈనాడు అపర్ణను చూస్తే కొద్దిగా భయంవేసింది, భారద్వాజకు. ఏవిధంగా వెళ్ళాలో తెలియక, అలాగే చూస్తూ నిల్చున్నాడు. అపర్ణ అతడేం చేస్తున్నాడో చూడడంలేదు. మానసికంగా ఏవో భావాలు చెలరేగుతున్నాయి ఆమెలో. తానక్కడ నిలబడినా, భారద్వాజ కదలకపోవడం ఆమె కాశ్చర్యం కలిగించడంలేదు. తానే వెళ్ళిపోతుంది మరుక్షణంలో. అప్పుడు తెలిసింది భారద్వాజకు, తనెందుకలా మాట్లాడకుండా ఊరుకున్నాడో. మెల్లిగా అక్కడనుండి కదిలాడు. కాని తిరిగి అపర్ణ ప్రత్యక్షమయింది, ఒక డిసెక్షన్ బాక్సుతో.

## సహజీవనం



కత్తిరింపు చిత్రం — కోరా సీతామహాలక్ష్మి (కోనూరు)

“సారీ. మీ టేబిల్‌దగ్గర నిలబడి మీకాటంకం కలిగించాను.” ఈసారి అప్రయత్నంగా అన్నాడు ఈ ముక్కలు. దానికి జవాబుగా అపర్ణ చిరునవ్వు నవ్వింది. తరవాత కొన్ని మాటలు.

“ప్రొఫెసరుగారు ఈ ఫ్రాగును డిసెక్టు చెయ్యమన్నారు. బి. ఎస్‌సి. ఫస్టుఇయర్ స్టూడెంటులకు వచ్చేవారం ఎగ్జామినేషన్‌లో పెట్టాలట. ఒక ఫ్రాగును డిసెక్టు చేశాను. అదే సమయంలో నాన్నగారి దగ్గర నుండి ఉత్తరం రావడంవల్ల ఊహలు ఇంటివైపు వెళ్ళాయి. ఎక్కడో చూస్తూ వేలు తెగ్గోసుకున్నాను. దానితోపాటు ఫ్రాగ్ రక్తనాళాలు తెగి పాడయింది. అది తీసివేసి మరొకటి పెట్టమని అటెండరుతోచెప్పి వేలు కట్టుకట్టుకొని రావడానికి వెళ్ళాను” అంది తను కట్టు కట్టుకున్న వేలు తిరిగి వాటర్ ట్రేలో ముంచుతూ.

“కట్టుకట్టుకున్న వేలు మళ్ళీ తడిపెయ్యడమే! ఉండండి, నేను చేసిపెడతాను” అంటూ తా నాపని చేస్తున్నప్పుడు అపర్ణతో తనకు పరిచయం కలిగింది. ఆ పరిచయమే రెండునెలలలో ప్రేమగా మారింది. ఆ ఏడు వేసవిలో అపర్ణతో కలిసి ఆగ్రా వెళ్ళాడు. యమునలో ప్రతిబింబిస్తున్న తాజ్‌మహల్ సౌందర్యం పున్నమి వెన్నెలలో అపర్ణ సోయగం కవ్విస్తుంటే, నిలబడి ఆకాశంలోకి నిశ్శబ్దంగా చూస్తున్న ఆమె రూపం ఇప్పుడు మళ్ళీ భారద్వాజను మంత్రముగ్ధుణ్ణి చేసింది. ప్రేమజీవుల నాశీర్వదిస్తున్న తాజ్‌భవనంలో తను, అపర్ణతో పెళ్ళి విషయాలు ప్రస్తావించగా, సమాధానంగా అపర్ణ పలికిన పలుకులు మళ్ళీ ఇప్పుడు చెవుల్లో గింగురుమంటున్నాయి. అంతలో చెక్కిళ్ళపై నుండి అప్రయత్నంగా ప్రవహిస్తున్న కన్నీళ్ళు యమునలో పడుతూంటే, ఆ సమయంలో, అపర్ణమీద కలిగిన ఆగ్రహం హారతి కర్పూరం అయిపోయింది. తిరిగి మళ్ళీ లాబొరేటరీలో తన అసహాయత వెలువరిస్తూ దీనంగా తనకెదురైన అపర్ణ పరిస్థితి అర్థం చేసుకోగలిగాడు. తనమీద సానుభూతితో, అపర్ణ సమాజానికి బలికావడం తన కిష్టంలేదు. కాబట్టి ఆమె మాటలు విన్న తరవాత మరిచిపో ప్రయత్నించాడు. కాని అది విఫలప్రయత్నం మాత్రమే. ఒక్కసారిగా ఇప్పుడు, అపర్ణపై కోపం ముంచుకువచ్చింది. కాని అపర్ణ పరాధీన. తన కామెపై అధికార మెక్కడిది? ఇన్నాళ్ళు దేనికోసం కల కన్నాడో అది విఫలమైపోయింది! కాని ప్రతిరోజూ అపర్ణకు లాబొరేటరీలో కనిపించక తప్పటంలేదు. ఇట్టి పరిస్థితిలో ఫ్లోరిడాలో తనకు కావలసిన ఇన్స్టిట్యూట్‌నుండి ఆహ్వానం రావడంతో రెండేండ్లు అపర్ణను [illegible]గలిగాడు.

(తరువాయి 54 వ పేజీలో)

మాటమాటికి పూర్వస్మృతులు అడ్డువస్తూంటాయి. నేను మాట్లాడుతున్న ప్రతిమాటకు పూర్వ కథ ఉన్నాయి నా జీవితంలో. ఒకసారి విరిగిపోయిన జీవితాన్ని మళ్ళీ గుర్తుకు తెచ్చుకొని విచారించడం తప్ప ఫలితం కనిపించదు. ఒంటరిగా ఉంటే, తగిలిన గాయాన్ని మళ్ళీ రేపే విషయాలనుంచి తప్పుకోవచ్చునని అను కున్నాను."

"క్షమించండి. మీకు బాధ కలిగించాను" అని నిలబడిన శాంతికి అభివందనం చేస్తూ నిలుచున్నారా ఇద్దరు మిత్రులు.

గుమ్మందాటే సమయంలో శాంతి అంది: "ఒక్క మాట అడుగుతాను." వెనక్కు తిరిగాడు భారద్వాజ.

"మీ కీ అన్యాయం స్త్రీజాతివల్లనే జరిగిందా?"

"అనే చెప్పాలి, మీరేమీ అనుకోకపోయినట్లయితే."

మరుక్షణంలో వాళ్ళకారు వెళ్ళిపోయింది.

శాంతి నిట్టూర్పు విడిచింది.

తిరిగి ఏవాదిస్వర గుడిపింది.

హఠాత్తుగా బ్రేకువెయ్యడంతో ముందుకు తూలాడు భారద్వాజ. ఆ పాపాయి ముందుగా పడవ లేదు గాని, ఆ పాపాయి కారుకింద పడుతుందని తెలుసు కుని కెవ్వుమన్న తల్లి కేకకు సమాధానంగా పాపాయి ఏడుపు మొదలెట్టింది. బ్రేకు వడడంతో కారు ఆగింది. పాపాయికి గండం తప్పింది. ఆమె రెండు చేతులతోను ఒక్కసారిగా పాపాయిని అందుకుని గుండె లకు అద్దుకుంది. పాపాయిని అజాగ్రత్తగా రోడ్డుమీద వదిలిపెట్టావని డ్రైవరు కోప్పడితాయని కారులోకి భయంగా చూసింది. మరుక్షణంలోనే నఖశిఖపర్యంతము వణికిపోయింది. ఆమెను చూడగానే భారద్వాజ అటు వైపు తిరిగాడు. ఆమెను చూస్తూ శైలేంద్ర నిశ్చేష్టు డయ్యాడు. తెల్లచీర, కళావిహీనమైన ముఖం, బంగారు గాజాలున్న చేతులు. ఇవిచూస్తే ఆమె అపర్ణ కాదేమో ననిపించింది. అంతలోనే శైలేంద్ర తనను వరికి స్తూన్నట్లు తెలుసుకుని, ఆమె రోడ్డు మలుపు తిరిగి వక్కసందులోకి వెళ్ళిపోయింది.

ఆ మరునాడు....

జడులు చినుకులు పడుతున్నాయి. వరండామీదుగా జారిపడుతున్న నీటి ధారలవైపు చూస్తూన్నాడు భారద్వాజ. శాంతి తోడ్పాటువల్ల, ఎక్స్‌రే, ఫొటోగ్రాఫిక్ వెంట్రిక్యులోగ్రాఫిక్ పనులు మూడు పాళ్ళు పూర్తిఅయ్యాయి. ఆ మిగిలింది ఇక రెండు రోజుల్లో పూర్తిచెయ్యాలి. అందుకే ఆదివారమైనా శాంతిని లాబ్‌కు రమ్మని మరీ మరీ చెప్పాడు. వర్షం పడుతూఉండడంవల్ల బస్సు ఆలస్యం అయిందేమో శాంతి ఇంకా రాలేదు. శాంతికోసం నిరీక్షిస్తూన్నాడు భారద్వాజ. ఈమధ్య ఒకవిధానుండి భారద్వాజకు మానసిక బాధ తొలగిపోయినట్లుంది. అతని కిప్పుడు పరిశోధనమీద ఏకాగ్రత ఏర్పడింది. పని చాలా సాఫీగా సాగుతూంది. తన హృదయంలోని బరువు ఎవ్వరో తీసివేసినట్లుంది. తనలో ఈ మార్పు ఎంతకాలంనుండి వచ్చిందో తనకే తెలియదు. ఈ మార్పు ఎలా వచ్చింది? అపర్ణను తానింకాపూర్తిగా మరిచిపోలేదే? కాని, అపర్ణ స్మృతి తననిప్పుడు కదుపడంలేదు. ఈ మార్పుకు కారకు లెవరు? 'అగాధంలో పడి ఉన్న తన కెవరో చేయూత నిచ్చారు. ఈరోజు నేను తిరిగి మామూలు మనిషిని అయ్యాననిపించింది. చలిగాలి వీస్తూంది. తనలో కలిగిన మార్పు తలుచుకుంటూ ఉంటే, వెనకనుండి శాంతి కిలకిలా నవ్వినట్లనిపించింది. వెనక్కు తిరిగి చూశాడు. ఎవ్వరూలేరు. గట్టిగా 'శాంతీ!' అని పిలవా లనిపించింది. అతి ప్రయత్నంమీద మెల్లిగా "శాంతీ!" అనిమాత్రం అనగలిగాడు. లాబొరేటరీ "శాంతి" అని ప్రతిధ్వనించింది. ఒకనాడు తాజ్‌మహల్‌లో "అపర్ణా!" అని అరిచాడు. పదిక్షణాలు అపర్ణ పేరు ప్రతిధ్వనిం చింది. కాని, శాంతి పేరిప్పుడు ఒకక్షణకాలమైనా నిలవ లేదు. చెప్పుల చప్పుడు విని గుమ్మంవైపు తిరిగాడు. శాంతి గొడుగు ముడుస్తూంది. చిరునవ్వుతో పలక రించుకుంటూ పనిలో నిమగ్నులయ్యారిద్దరూ. మధ్యాహ్నం ఒంటిగంటయింది. అనాటిపని పూర్తి అయింది. కాని, ఇంకా చాలాపని మిగిలిపోయింది.

శాంతి భారద్వాజను చూస్తూ అంది:

"నాన్నగారు ఉత్తరం వ్రాశారు, దీపావళికి ఇంటికి రమ్మని. రేపేగదా మరి దీపావళి! ఈవేళ సాయంత్రం ఆరు గంటలకు హౌరా మెయిలులో వెళ్ళాలనుకుం టున్నాను."

"డైరెక్టరుగారి అనుమతి తెచ్చుకున్నారా?"

"నిన్ననే తెచ్చుకున్నాను. తిరిగి మళ్ళీ ఆదివారం వచ్చేస్తాను."

"మరి మిగిలిన రోజుల్లో పని పెయ్యాలిగదా మన వ్యాసం ప్రచురణకు? మీరన్నిరోజులు రాకపోతే పని నిలిచిపోతుందేమో?"

"ఫరవాలేదు. ఎక్స్‌పెరిమెంటల్ క్లారిఫికేషన్సు అంతా చెప్పేశామనుకుంటే! ఇంటికి వెళ్ళి ఇవన్నీ స్పష్టంగా వ్రాసి తెస్తాను. ఆదివారం రాత్రికి మిగిలిన పని పూర్తి చేసెయ్యవచ్చు."

"అయితే మీ ఇష్టం." భారద్వాజ మౌనంగా ఊరుకు న్నాడు.

శాంతికి భారద్వాజ మౌనంతో నవ్వు వచ్చింది.

"పోనీ, దీపావళి మూడురోజులు మాత్రం ఉండి, ఆ మర్నాడే వచ్చేస్తాను."

"అలాగే, వెళ్ళిరండి."

"నాన్నగారు ఎప్పుడూ బలవంతపెట్టరు. ఈసారి తప్పకుండా రమ్మని వ్రాశారు. అందుకే వెళ్ళక తప్పడం లేదు. అవసరమైన విషయాలేవైనా ఉండి ఉంటాయి."

"నా అభ్యంతరంలేదు." "థాంక్యూ సార్" అంటూ నమస్కరించి వెళ్ళిపోయింది శాంతి.

* * * *


తిరిగి మళ్ళీ ఆదివారం కూడా దాటిపోయింది. శాంతి రాలేదు. అనుకున్న తేదీ మించిపోతుంది ఆ నాటితో. తప్పులన్నీ దిద్ది భారద్వాజ వ్యాసం ప్రకటించ డానికి తహతహలాడుతున్నాడు. అడుగుల చప్పుడు విని వెనక్కు తిరిగాడు. వరండాలో అపర్ణ ఒక చిన్న పట్టుకుని అటు వెళుతూంది. శాంతి వస్తున్నదనుకున్న భారద్వాజకు నిరాశ బదులుగా ఆశ్చర్యం వేసింది. అపర్ణ ఇక్కడికి ఎందుకు వచ్చినట్లు? పూర్వంవలె కలకలలాడడంలేదే? చూస్తే హిందూ సంప్ర దాయానుసారం వైధవ్యం ప్రాప్తించినదానిలా కని పిస్తూంది. అపర్ణ భర్త చనిపోలేదుగదా కర్మవశాత్తు! ఈ ఊహలతో వరండాలోకి వచ్చాడు. సైకిల్ నిల బెట్టి పోస్టుమాను కవరు ఇచ్చాడు పోస్ట్‌మన్.




ఎంబోసియా
హాఠాత్తుగా వచ్చేఅతిథులకు మధురానందం యిస్తుంది!

ఆస్పీ
హై ప్రెషర్
హైడ్రాలిక్ వాషర్

ఆటోమొబైల్ సర్వీస్ స్టేషనులు, మోటార్ బస్సు యజమానులు, రవాణావనుల కంట్రాక్టర్లకు మరియు తయారు కర్మాగారములకు, డి. టి. సి. యంత్రములు, ఫర్మెంటింగ్ గనులకు శుభ్రపరచుటకు ఉపయోగపడును.



తయారు చేయువారు:
అమెరికన్ స్ప్రింగ్ & ప్రెస్సింగ్
వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్,
మలాడ్; బొంబే—64.

అంధ్రలో ఏజెంట్లు:

శ్రీరామా కార్పొరేషన్
పి.బి.31 రాజమండ్రి.
పి.బి. 303 విజయవాడ (ఫోన్ 5711)

తొందరగా సంతకంచేసి టెలిగ్రాము విప్పాడు. ఉన్నట్టుండి కళ్ళు తిరిగాయి. "శాంతి చనిపోయిందా?" అంటూ కింద పడబోతూన్న భారద్వాజను ఆటు వెడుతూన్న అపర్ణ ఆదుకుంది. అపర్ణ చెయ్యి విడిపించుకుని కుర్చీలో కూలబడ్డాడు.

దీపావళికని ఇంటికి వెళ్ళిన శాంతి ఆ మరునాడే బ్రెయిన్ కాన్సర్‌తో చనిపోయిందని ఆమె తండ్రి భారద్వాజకు టెలిగ్రాము పంపాడు. ఇన్ని రోజులుగా తనలో మార్పు తెచ్చినవారెవరా అని అన్వేషిస్తూన్న భారద్వాజకు ఆ క్షణంలో దానికి శాంతే కారకురాలని తెలిసింది. ఆమెకు తానెంత ఋణపడి ఉన్నాడు! తన పరిశోధనలో శాంతి ఎంతో తోడుపడింది. చివరికి బ్రెయిన్ కాన్సర్‌తో చనిపోయింది. ఆమె కృషి ఫలింపచెయ్యాలనుకుంటే, తొందరగా తన వ్యాసం ప్రకటనకు పంపాలన్న పిచ్చి ఎక్కువయింది భారద్వాజకు. అలాగయినా సానుభూతి వమర్పిద్దామనుకున్నాడు. ఆ రోజు రాత్రికి ఎలాగయినా పని పూర్తికావాలి. రాత్రి ఒంటిగంట కొట్టినా భారద్వాజ టేబిల్‌ముందునుండి కదలలేదు. రెండురోజులనించి విశ్రాంతిలేకుండా పని చేస్తున్నాడు. కొద్దిగా తల నొప్పిగా ఉంది. గంటగంటకు చలి ఎక్కువవుతూ ఉంది. శాలువా గట్టిగా కప్పుకున్నాడు. తిరిగి వ్రాతలో మునిగిపోయాడు. పొద్దున్న అయిదు గంటలకు వ్యాసం పూర్తయింది. తలనొప్పి ఎక్కువయింది. టేబిల్ ముందునుండి లేవలేక పోతున్నాడు. అలాగే తూలి అచేతనంగా టేబిల్ మీద పడుకున్నాడు.

అప్పుడే లోపల అడుగుపెట్టి, "అబ్బ! ఇదేమిటి? కాలిపోతూంది" అంటూ చెంపమీద చెయ్యిపెట్టిన శైలేంద్ర వెంటనే కారులో హాస్పిటల్‌కు తీసుకుపోయాడు.

పదిరోజులు గడిచిపోయాయి. భారద్వాజ కొంచెం లేవగలుగుతున్నాడు. కాని, ఆరోజు కూడా టెంపరేచర్ నార్మల్‌కంటె కొంచెం ఎక్కువగానే ఉంది. తనకోసం ఏర్పరిచిన నర్సులాగ అపర్ణ సపర్యలు చేస్తూంది, పూర్వ స్నేహంవల్ల.

భారద్వాజ ఉన్నట్టుండి పైకి లేవబోయాడు.

"లేవకండి. టెంపరేచర్ ఇంకా నార్మలుకు రాలేదు."

"ఈ గదిలో ఉండలేను. బయటికి వెళ్ళి కాసేపు చల్లగాలిలో తిరగాలనుంది."

"ఇంకా రెండురోజులు ఓపికపట్టండి."

"అపర్ణా!"

"ఇక్కడే ఉన్నాను."

"నీవూ మా ఇన్స్టిట్యూట్‌లో చేరావా?"

"ఔను."

"ఎవరి సలహామీద?"

"స్వతహాగానే."

"మరి...."

"నాకు సలహాలిచ్చేవా రెవరూ లేరిప్పుడు."

"ఆరోజు కారుకింద పడింది...."

"మా పాపాయి...ఆ అమ్మాయి కిది రెండవ సంవత్సరం. ఆయన కూడా కారు ప్రమాదంలోనే మరణించారు."

"పాపం...."

అతనింకేమి మాట్లాడలేదు.

# శాంతికోసం

భారద్వాజ కిప్పుడు టైఫాయిడ్ పూర్తిగా తగ్గింది. కాని, శాంతి మరణానంతరం అతని కిప్పుడు శాంతి లేదు. తన శాంతికోసం....శాంతి కృషి తన్ను క్షోభింపజేస్తూంది. బ్రెయిన్ కాన్సరుతో చనిపోయిన శాంతి ఆత్మకు శాంతి కల్పించాలనుకుని, తిరిగి మళ్ళీ సూక్ష్మక్రిములమీద పరిశోధన ప్రారంభించాడు. రోజులు గడుస్తున్నాయి. అతని కిక అపర్ణ విషయం అవసరం లేదు. శాంతి తన కా సమయంలో పరిచయం కాకపోయి ఉంటే, తా నీపాటికి పిచ్చివాడై ఉండేవాడు. తనను ఒక ప్రఖ్యాత శాస్త్రవేత్తగా చేసి, తనను మామూలు మనిషిగా చేసిన శాంతి తననుండి ఏవిధమైన ఫలాన్ని అపేక్షించలేదు. శాంతి బతికి ఉన్నన్ని రోజులు, తాను శాంతిప్రేమను గుర్తించలేకపోయాడు. ఆమె ఏవిధంగా బాధపడిందో తన మూర్ఖత్వాన్ని తలుచుకుని! భారద్వాజ మనస్సులో గోళాలన్నీ తిరుగుతున్నాయి. రాత్రి నిద్రపట్టదు. అన్నపానాలు అతని కవసర మనిపించలేదు. తన జీవితమంతా శాంతికోసం వెతుకుతున్నట్లనిపిస్తూంది. దాటిపోయిన శాంతి తన కింక దొరకదని తెలుసు. కాని, నిరంతరం శాంతికోసమే బతుకుతున్నాడు. శాంతి తనను ఆహ్వానిస్తూంది. శాంతి ప్రేమ తెలుసుకోజాలకపోయానని బాధపడుతూ, క్షమాపణ పొందేవరకు శాంతికి దూరంగా ఉండాలనుకున్నాడు.

రోజురోజుకు భారద్వాజ ఆరోగ్యం దిగజారిపోతూంది. అపర్ణ తన కర్మఫలాన్ని అనుభవిస్తూంది. తనవల్ల ఒక విఖ్యాత మహిళకు జరిగిన అన్యాయం, ఆమెను నరనరాలలో పట్టి పీడించసాగింది. భారద్వాజకు తిరిగి టైఫాయిడ్ ప్రారంభమయింది. అపర్ణ కుమిలికుమిలి ఏడ్చింది. ఒకప్పుడు తనకోసం పిచ్చిలో పడబోయిన భారద్వాజనుండి తాను ఇప్పుడు సానుభూతి పొందలేకపోతూంది. ఇంక కొన్ని రోజుల్లో భారద్వాజ పేరు మాత్రం మిలుస్తుంది. తానింక తిరిగి అతన్ని చూడజాలదేమో? ఆనాడు తాజమహల్‌లో అతను తన పెళ్ళి ప్రస్తావన తెచ్చినప్పుడు, తను అంగీకరించి ఉంటే ఇప్పుడీ మాయరోగం భారద్వాజను పీడించి ఉండేది కాదేమో? ఏ శాంతికోసం ఇప్పుడతడు విలపిస్తున్నాడో ఆ శాంతిని తా నిప్పుడు అందజేసి ఉండగలిగేదేమో!

గోడకు తగిలించిన క్లాస్‌ఫోటోలో భారద్వాజను తదేక దృష్టితో చూడసాగింది అపర్ణ. భారద్వాజతో పెళ్ళి కాకపోవడానికి కారణం, ఆమె తల్లిదండ్రుల నిరాకరణ. కులగోత్రాల పట్టింపులు. పాడుకాలం. ఆటంబాంబులు, హైడ్రోజను బాంబులు ప్రేలే ఈ యుగంలో, అంతరిక్ష యానాలు సాగుతున్న ఈ కాలంలో, తాను అమ్మ నాన్నల కట్టుబాట్లకు భయపడి తన్ను హృదయానికంటె మిన్నగా ప్రేమించిన వ్యక్తిని దూరం చేసుకుంది. తనమాట అమ్మ నాన్నల దగ్గిర నెగ్గించుకోలేని పరిస్థితుల్లో, తాను భారద్వాజను ప్రేమించడమే తప్పనిపించింది ఆమెకు. చిన్నప్పటినుండి అమ్మా నాన్నల కెదురుచెప్పి ఎరగదు. అట్టి పరిస్థితుల్లో, వాళ్ళ మనస్తత్వాలు తెలిసి కూడా భారద్వాజను ప్రేమించి, అతన్ని మోసం చేశానని కుములుతూ ఏడ్చింది. అపర్ణకు నిజంగా తనమీద తనకే అసహ్యం వేసింది. తన దురదృష్టాన్ని తలుచుకుంటూ ఏడ్చి ఏడ్చి ఫోటోముందు నిలబడింది. ఫోన్ పిలుపు రావటంతో ఆత్రంగా ఫోను అందుకుంది. హాస్పిటల్‌నుండి. భారద్వాజకు ప్రాణాపాయంగా ఉందని శైలేంద్ర చెబుతున్నాడు. అపర్ణకు కళ్ళు తిరుగుతున్నాయి. పాపాయిని తీసుకుని ఆత్రంగా హాస్పిటల్‌కు పరిగెత్తిన అపర్ణ, కదలిక లేకుండా పడి ఉన్న భారద్వాజ శరీరం దగ్గిర నిలబడి బావురుమంది. భారద్వాజ ముఖంలోకి ముఖంపెట్టి, "విశ్రాంతిలేకుండా పనిచెయ్యడంవల్లనే ఇలా జరిగింది. ఇంకా ఎందుకు బ్రతుకుతున్నారు?" అని బరువుగా అంటున్న శైలేంద్రతో, మట్లాడలేక "శాం...తి...కో...సం..." అని కళ్ళు మూసుకున్నాడు భారద్వాజ. ★

కృపణ జీవులు

చిత్రం—వి శశి (ఉకిసెట్టిపాలెం)

